18వ వసంతంలోకి
సూర్య
అన్నమయ్య
శుక్రవారం 7 మార్చి 2025 : పేజీలు 8

## చమర్తికీ మహిళా దినోత్సవానికి ఆహ్వానం


వివరాలు 2లో

# పెనగలూరులో గెరిల్లా నిర్మాణాలు




- డి.కే.టి భూమిలో కమర్షియల్ కాంప్లెక్స్‌లు - ఓబిలి ముఖద్వారంలోనే అక్రమ కట్టడాలు,,,
-ప్రతి రోజూ చూస్తున్న అధికారులు,, -చర్యలు తీసుకునేందుకు వెనకడుగు
-మా అక్రమ కట్టడాల వెనుక ఆ నాయకుడు అంటున్న అక్రమార్కులు
- పగలు కాపలా కాస్తున్న గ్రామస్థాయి అధికారులు
- రాత్రిళ్లు భవనాలు కట్టేస్తున్న కబ్జాదారులు
- కూల్చివేతల జోలికెళ్లని మండల స్థాయి అధికారులు
- రెవెన్యూ నిబంధనలు రాజంపేటకేనా!



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:
బలహీనులు బలవంతులతో పోరాడాల్సి వస్తే చాటుమాటుగా దాడులు చేసి శత్రువులను మట్టుపెట్టే విధానాన్నే గెరిల్లా యుద్ధం అంటారు. అదే బలవంతులు బలహీనుల భూముల్లోనో, ప్రభుత్వ భూముల్లోనో చాటుమాటుగానో, చీకట్లోనో కట్టడాలు కట్టుకుంటూ పోతే వాటిని గెరిల్లా కట్టడాలు అంటారు. మండల కేంద్రమైన పెనగలూరులో ఐదారు కోట్ల రూపాయల విలువ చేసే రెండెకరాల ప్రభుత్వ భూమిలో కొందరు కబ్జాదారులు ఇలా రాత్రిపూట గెరిల్లా కట్టడాలు కడుతున్నారు. ఆ అవసరం ఎందుకొచ్చిందంటే గ్రామస్థాయి రెవెన్యూ అధికారులు పగలు కాపలా కాస్తున్నారు. కట్టకూడని చోట కట్టడాలకు తావివ్వకూడదని కాపలా కాస్తున్న అధికారుల కన్నుగప్పి కట్టేస్తే కొట్టేసే మిగతా 2లో

# పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం...



-అన్నమయ్య జిల్లాలో ఆహార కమిషన్ చైర్మన్ తనిఖీలు,,,,
-కలికిరి మండలంలో పలుచోట్ల తనిఖీలు
-సమస్యలు లేకుండా చూడాలని
చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి సూచన

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:
అన్నమయ్య జిల్లాలో ఆహార భద్రత చట్టం 2013 అమలులో భాగముగా వివిధ పథకాల ద్వారా ఆహార మరియు పోషక భద్రత కల్పిస్తున్న వివిధ అంగన్వాడీ, హాస్టల్స్, స్కూల్స్, రేషన్ షాపు లు సందర్శించి, లబ్దిదారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి మాట్లాడినారు. ఇందులో భాగంగా కలికిరి మండలంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిర్యాదు మేరకు సాంఘిక సంక్షేమ హాస్టల్ను సందర్శించి అక్కడ వార్డెన్ పిల్లలకు మెనూ ప్రకారం చికెన్, గుడ్లు, పాలు, ఫ్రూట్స్ సరిగా అందజేయుట లేదని కావున సంభందిత వార్డెన్లు షోకాజ్ నోటీస్ జారి చేయవలసినదిగా సాంఘిక సంక్షేమ అధికారికి ఆదేశాలు మిగతా 2లో

## ప్రజలకు మంచి చేయడమే
# ప్రభుత్వ లక్ష్యం

-పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో వేగం.. నాణ్యత ఉండాలి
- ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి
- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

పీలేరు ,మేజర్ న్యూస్: ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ సదస్సుల్లో మిగతా 2లో





## చమర్తికీ మహిళా దినోత్సవానికి ఆహ్వానం

**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా,రాజంపేట వేదికగా జరగనున్న ఆర్టీసీ మహిళా దినోత్సవ వేడుకలకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ని ఆహ్వానించారు.రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు ఆర్టీసీ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పరంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ నాయకులు రమణ,జిల్లా కార్యదర్శి బీసీ శేఖర్,సీనియర్ నాయకులు చలపతి,డిపో గౌరవ అధ్యక్షులు మథ్యూస్,డిపో అధ్యక్షులు సుబ్బయ్య,బాలాజీ వల్లి,రంతుల్లా,గ్యారేజ్ కార్యదర్శి వెంకటసుబ్బయ్య ఏపీ జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలలోనైనా మార్కెట్ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి నియమింపబడేనా?

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గానికి కేటాయించవలసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఈ నెలలో నైనా నియమించబడేనా అని కొంతమంది ఆశావహులు నిత్యం ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గం ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి జనసేన కా? తెలుగుదేశానికా అన్న అనుమానాలు కార్యకర్తలలో రేకెత్తిస్తున్నాయి. అయితే మొదట మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మహిళకు కేటాయించాలని ఆశావహులు నిరుత్యానికి గురయ్యారు. అటు తర్వాత మరల బిసి కులానికి కేటాయింపు జరుగుతుందని తెలియడంతో కొంతమంది బీసీ సీనియర్ నాయకులు పదవి పై ఎంతోమంది ఆశలు పెట్టుకున్నారు. అదే కోవలో క్షత్రియ సంఘానికి ఏ పదవి రాలేదన్న అనుమానము రావడంతో ఎట్టకేలకు క్షత్రియులకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కుతుందని కొంతమంది క్షత్రియులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా రోస్టర్ పద్ధతి ద్వారా ఎవరికి కేటాయిస్తారో అర్థం కాని స్థితిలో అధిష్టానం ఆచి తూచి అడుగులేస్తోంది. క్షత్రియులలో సంగరాజు రవి కుమార్ రాజు, సూరపు రాజు పల్లి సుబ్బరాజు, మాజీ మండలాధ్యక్షుడు గంగరాజు వెంకటేశ్వరరాజు, నారాయణ రాజు పోడు టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు పందేటి వెంకటరామరాజు పోటీలో ఉండగా బీసీ కులానికి చెందిన కమతం నాగరాజు తదితరులు పోటీలో ఉండగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జీ ముక్కారూపానంద రెడ్డి ఎవరి వైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

## ప్రధాన రహదారిపై రోడ్డంతా బొగ్గుమయం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు పట్టణంలో ప్రధాని రహదారిపై రాత్రి బొగ్గు లారీ నుండి బొగ్గు జారిపడటంతో రోడ్డు, అంగళ్లు, చెట్లు అన్ని నల్లగా బొగ్గుపాలు అయిపోయాయి. దీంతో పంచాయతీ సిబ్బంది శుభ్రం చేస్తున్నా కానీ అలానే ఉంటుంది, ఇలాంటి వాహనాలు పట్టణ%శీ% మధ్యలో పోకుండా బైపాస్లో వెళితే బాగుంటుందని, ఇంకా ఎన్నాళ్లు ఈ కష్టమని ప్రజలు వాపోతున్నారు. సాధ్యమైనంత తొందరలో బైపాస్ రోడ్డు కోసం చర్యలు తీసుకుంటే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.



## పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరం

**(మొదటి పేజీ తరువాయి)** ఆదేశాలు ఇచ్చినారు. తదుపరి బి. సి. గురుకుల పాఠశాల, పీలేరు మండలంలో మూడు అంగన్వాడీ కేంద్రములు, ప్రభుత్వ బాలికల పాఠశాల, రేషన్ షాపు నంబర్ 8, రేషన్ మొబైల్ వాహనము, మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, బి. సి. గురుకుల పాఠశాల హాస్టల్ సందర్శించడం జరిగినది. చివరగా ఆంధ్ర ప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాల నందు విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం తిన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు బాల్యం చాలా ముఖ్యమైనదని, పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో ఆహారం కూడా అంతే ముఖ్యమని తెలిపారు, పౌర సరఫరాల శాఖ ద్వారా పొందే బియ్యం నాణ్యతను పరిశీలించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రేషన్, స్కూల్స్, అంగన్వాడీ, వెల్ఫేర్ హాస్టల్స్ కు నాణ్యమైన బియ్యం ను అందజేస్తున్నాయని, ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం ఇంట్లో కానీ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, వెల్ఫేర్ హాస్టల్స్ లో వండేటప్పుడు గంజి వంచవద్దని అత్తెసరు (సరికి సరి) పద్ధతిలో అన్నం వండుకోవాలని, ఇలా చేయడం వల్ల ఆహారంలోని పౌష్టికత పుష్కలంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించి మంచి నిర్ణయాలతో పాలు, గుడ్లు, వంటి



అధిక విటమిన్, ప్రోటీన్ లు కలిగిన ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నాయని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే చదువులో ముందడుగు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా విద్యాశాఖాధి కారిగారు, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి, ఫుడ్ సేఫ్టీ అధికారి, తూనికలు కొలతలు అధికారి, సాంఘీక, వెనుకబడిన శాఖా ధికారులు , మండల తశీల్దార్ మరియు పౌర సరఫరాల ఉప తహసీల్దార్లుతో పాటు ఇతర మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు ఓపెన్ హౌస్ ఏర్పాటు

– సీఐ జీవన్ గంగానాథ్ బాబు వెల్లడి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు బాలికలు మరియు మహిళలకు సంరక్షణ బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ ను ఏర్పాటు చేసినట్లు సీఐ జీవన్ గంగానాథ్ బాబు పేర్కొన్నారు.అందులో భాగంగా గురువారం బి.కొత్తకోట పట్టణంలోని మహిళలు మరియు కస్తూరిబాయ్ హైస్కూల్ నందు ఉన్నటువంటి బాలికలు పోలీస్ స్టేషనుకు వచ్చి పోలీస్ స్టేషన్ నందు ఉమెన్ సేఫ్టీ




మరియు వారికి అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నెంబర్స్ 122,181,10920,1291పై క్లుప్తంగా వివరించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితిల్లో మహిళలు,బాలికలు టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదిస్తే సకాలంలో వారికి రక్షణ కల్పిస్తామన్నారు.ఎవరైనా ఆకతాయిలు మీ జోలికొస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## పెనగలూరులో గెరిల్లా నిర్మాణాలు,,,

**(మొదటి పేజీ తరువాయి)**అధికారాన్ని ఎందుకు ఉపయోగించడం లేదో అర్థం కావడం లేదు. రాజంపేట దగ్గర ఎన్టీఆర్ నగర్లో ఇలాంటి కట్టడాలను అక్కడి రెవెన్యూ అధికారులు ఇటీవలే కూల్చేశారు. కానీ పెనగలూరుకు వచ్చేసరికి ఆ పని చేయడం లేదు. రెవెన్యూ అధికారులకు, కబ్జాదారులకు లోపాయికారీ ఒప్పందం ఉండటం వల్లే కూల్చివేతల జోలికెళ్లడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పగలు కాపలా పెడుతుండేది కబ్జాదారులు కట్టకుండా చూడ్డానికా, రాత్రి వాళ్లు కట్టిన వాటిని మరెవరైనా కొట్టకుండా చూడ్డానికా అనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.

**గత ప్రభుత్వ హయాంలో మొదలు**

గత ప్రభుత్వ హయాంలో సాగిన కబ్జాల పరంపరలో భాగంగానే ఈ కబ్జా పర్వం కూడా మొదలైంది. ప్రభుత్వం మారినా ఆ కబ్జాలు కూల్చలేదు. కనీసం అడ్డుకట్ట కూడా వేయలేదు. పైగా రాత్రిపూట బిల్డింగులు కట్టేస్తున్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధి తమకు అండగా ఉన్నాడని, ఎవరు ఏం రాసుకున్నా, ఏ నాయకుడు ఏం చేసుకున్నా తమ వెంట్రుక పీకలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారు.మరి ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ప్రభుత్వ భూముల్లో , డీ కే టి భూముల్లో వ్యాపార సముదాయాలు నిర్మిస్తున్న కూడా కొందరు నాయకులు కాసులకు కక్కుర్తి పడి వైసిపి హయాంలో మొదలైన అక్రమ కట్టడాలకు మద్దతు గా నిలవడం ,చర్యలు తీసుకోకుండా అధికారులను బెదిరించడం చూస్తుంటే మాకు పార్టీ లతో ,నిబంధనలతో పని లేదు ఎవరు కాసులిస్తే వాళ్ళకి మద్దతుగా నిలుస్థామని అడ్డగోలుగా నిర్మిస్తున్న నిర్మాణాలకు మద్దతు ఇవ్వడం అంటే సిఎం చెప్పినట్టు పాముకు పాలు పోయడం అంటే ఏంటో ఓబిలి ముఖద్వారం లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలే నిదర్శనం

**కొరడా రాజంపేట కేనా,,,,పెనగలూరు లో పని చెయ్యవా?**

ప్రభుత్వ భూముల్లో, డి కె టి భూముల్లో అక్రమ నిర్మాణాలు జరిగితే చర్యలు తీసుకునే అధికారుల కొరడా కేవలం రాజంపేట కేనా లేక పెనగలూరు మండలంలో కూడా పనిచేసేనా అని పలువురు అభిప్రాయ పడుతున్నారు.ఎందుకంటే ఇక్కడి రెవిన్యూ అధికారులకు అది చట్ట విరుద్ధం అని తెలిసిన ఆపేందుకు తూతూ మంత్రం గా చర్యలు తీసుకుంటూ రాత్రి వేళల్లో నిర్మాణాలు జరుపు కునేలా వెసులుబాటు కల్పిస్తుడడం చూస్తుంటే వీరిపై ఎంత ఒత్తిడి ఉందో అర్థం అవుతుంది.అధికారులు చెప్పినా కాపలా ఉన్న కట్టడాలు ఆగడం లేదు అంటే వెనక ఉన్న లీడర్ ఎవరో అధికారులకే తెలియాలి.

**ఆ ముఠామేస్త్రి ఎవరు?**

పెనగలూరు మండలం ఓబిలి వద్ద జరుగుతున్న అక్రమ కట్టడాలకు అండగా నిలుస్తున్న ఆ ముఠా మేస్త్రి ఎవరో ఆక్రమణ దారులో బహిరంగంగానే తెలియజేస్తున్నారు.మా వెనుక ఆ లీడర్ ఉన్నాడు,అధికారులను అతను చూసుకుంటాడు.ఇంక మనల్ని ఆపేది ఎవడు అని బహిరంగంగా గానే వారు చాలెంజ్ లు చేస్తున్నారు అంటే మరి వైసిపి హయాంలో మొదలై ఎన్నికల తర్వాత పసుపు కండువా కప్పుకొని వచ్చి తిరిగి కూటమి ప్రభుత్వం లో కూడా అదే కట్టడాలను కొనసాగిస్తున్నారు అంటే మరి ఆ ముఠా మేస్త్రి ఎవరో ఆయన కమిట్మెంట్ ఏంటో,అధికారులు ఎందుకు సైలెంట్ గా ఉన్నారో అర్థం కాక ప్రజలు తలలు గొక్కుంటున్నారు.ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో సమర్థవంతమైన అధికారులు పనిచేస్తూ అక్రమ నిర్మాణాల పై ఉక్కు పాదం మోపుతున్నారు.అలాగే పెనగలూరు పై కూడా దృష్టి సారించాలని పలువురు కోరుచున్నారు.



## ప్రజలకు మంచి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన వాటికి నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం పీలేరు తాసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల గురించి గ్రామాల వారీగా రెవిన్యూ అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్షించారు. ఇందులో భాగంగా పిజిఆర్ఎస్ లో ఇంకను 80, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వాటిలో 56 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయన్నారు. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలన్నారు. వచ్చిన అర్జీలలో మ్యుటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి... తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.

**ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి**

మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణలు జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలన్నారు. రెవిన్యూ, సర్వే, పోలీసు శాఖలతో బృందాలను ఏర్పాటు చేసుకొని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను వెంటనే స్వాధీనం విధంగా చర్యలు తీసుకోవాలని ఇందులో ఎవరి ఒత్తిడికి లోనుకాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్డిసి రమాదేవి, తాసిల్దార్ భీమేశ్వర రావు, ఎంపిడిఓ, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో ప్రజలకు త్రాగునీరు అందించాలని అసెంబ్లీలో మాట్లాడుతున్న శాసనసభ్యులు నల్లారి




**పీలేరు మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో మినరల్ గ్రాంట్స్ పేరుతో ఎంపీ లాండ్స్ కింద ప్రజలకు సౌకర్యంగా త్రాగు నీరు అందించడానికి రాష్ట్రవ్యాప్తంగా వాటర్ ప్లాంట్స్ అమలు చేశారని,దానికి సంబంధించి మరమ్మతులు చేయటం, వాటికి మెయింటి నెన్స్ చేసే పరిస్థితి లేదని అక్కడ పనిచేసే వాటర్ మేన్ లకు కనీసం వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంబంధిత మంత్రులకు అసెంబ్లీలో విన్నవించారు. అందులో భాగంగా పీలేరు పట్టణంలో కూడా 23 వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయని ప్రస్తుతం ఈ ప్లాంట్స్ లో పని చేస్తున్న సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు లేవని ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీ అధికారులకు బాధ్యతలు ఇచ్చి వారికి వేతనాలు ఇవ్వాలని సంబంధిత శాఖ మంత్రి వర్గాన్ని కోరారు.ఇదే విషయాన్ని పరిశీలించి వాటర్ మాన్ లకు వేతనాలు ఇచ్చేటట్టుగా ఆదేశాలు ఇవ్వాలని, ప్లాంట్ లో ఫిల్టర్లు మార్చడానికి నిధులు కేటాయించాలని, అందరికి శుద్ధినీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా నెరవేరాలంటే వాటర్ ప్లాంట్‌లో ఫిల్టర్లు మార్చి అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాము. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఇదే పరిస్థితి నెలకొందని, ప్రజలకు సౌకర్యంగా త్రాగునీరు అందించడానికి బాధ్యతలు పంచాయతీ శాఖకు అప్పజెప్పాలని అలాగే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీరుకు ఇబ్బంది పడతారని అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన సమయానికి త్రాగునీరు అందించి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన అన్నారు. దాంతో స్పందించిన మంత్రి వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి దీని మీద తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# అన్నమయ్య జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎల్లంపల్లి ప్రశాంత్

**- నియామకపత్రం అందజేసిన మాజీ రాజ్యసభ సభ్యులు టి.జె.వెంకటేష్**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా మదనపల్లి పట్టణానికి చెందిన ఎల్లంపల్లి ప్రశాంత్ నియమితులయ్యారు.ఈ మేరకు గురువారం మాజీ రాజ్యసభ సభ్యులు టీ.జె. వెంకటేష్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఎల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ ఈ బాధ్యతని నాకు అప్పగించినటువంటి ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు, రాయలసీమ టైగర్ టీజీ వెంకటేష్ మరియు ఇల్లూరు లక్ష్మయ్యకు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామసత్యనారాయణ,మువ్వల నరసింహులు శెట్టి,పలస వేణుగోపాల్,ఓం ప్రకాష్‌లకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నారు.నాపైఎంతో నమ్మకంఉంచి ఇచ్చిన ఈ బాధ్యతను అప్పగించారని,తన బాధ్యతని సమర్థవంతంగా నిర్వహిస్తానని,అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.అంతేకాకుండా అన్నమయ్య జిల్లాలో ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి,ఆర్యవైశ్యుల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఆర్యవైశ్యుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లంపల్లి ప్రశాంత్‌కు పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య కుల ప్రముఖులు,ఆర్యవైశ్య కుల బాంధవులు శుభాకాంక్షలు తెలిపారు.

# స్కూల్ వ్యాన్ బైక్ ఢీ.. ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**పుల్లంపేట,మేజర్ న్యూస్:** పుల్లంపేట మండల పరిధిలోని అనంతసముద్రం సిద్ధవాండ్లపల్లి దగ్గర ఉదయం 8 గంటల సమయంలో రాజంపేటకు చెందిన శ్రీ చైతన్య స్కూల్ వ్యాన్ నెంబర్



AP04 3137 గల వ్యాన్ పాఠశాల విద్యార్థులను తీసుకొని వెళుతున్న సమయంలో ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్ నెంబర్ AP04DL 0171నీ ఢీ కొట్టిన సంఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసుల కథనం మేరకు బైక్ పై వెళుతున్న పి కమ్మపల్లి హరిజనవాడకు చెందిన బత్తల బాలయ్య మరియు మాలేపాటి రమణయ్య (64) అనే ఇరువురికి తీవ్ర గాయాలు కాగా హుటాహుటిన రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. తలకు తీవ్రమైన గాయమైన మాలేపాటి రమణయ్యను అక్కడనుంచి మెరుగైన వైద్యంకోసం తిరుపతికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో చనిపోయినట్లు పోలీసులు తెలియజేశారు. మరో వ్యక్తి బత్తల బాలయ్య తీవ్ర రక్తస్రావంతో రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ తెలియజేశారు.

# ఎమ్మెల్యే చొరవతో భూఆక్రమణలపై కలెక్టర్ విచారణ




**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు గత వైసీపీ ప్రభుత్వంలో పీలేరు మండలంలో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో విచారణ చేపట్టామని, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. గురువారం ఆయన పీలేరులో పర్యటించి తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పీలేరు మండల వ్యాప్తంగా 550 అర్జీలు వచ్చాయని వాటిలో 500 వరకు సమస్యలు పరిష్కరించామని 50 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని. మిగతా వాటికి కూడా సమస్య పరిష్క రిస్తామని ఆయన అన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించ లేమని ఆయన స్పష్టం చేశారు. పీలేరులో జరుగుతున్న భూ ఆక్రమణలపై శరవేగంగా సర్వే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం ఆరు పంచాయతీల పరిధిలో 600 ఎకరాలు ప్రభుత్వ డికేటి భూముల ఆక్రమణకు గురైనట్లు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు విచారణ చేపట్టామని ఈ విచారణ 338 ఎకరాలు ఇప్పటికే పూర్తి చేసామని మిగతా భూములు కూడా విచారణ పూర్తి చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ విచారణలో బయటపడ్డ భూ ఆక్రమణలు తొలగిస్తామని ఎన్ని అడ్డంకులు ఉన్న వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ప్రభుత్వ భూములు కాపాడటమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. డికెటి, ప్రభుత్వ భూముల్లో వెంచర్లు వేసి పేద, మధ్యతరగతి ప్రజలకు విక్రయిస్తున్నారని ఈ వ్యవహారంలో సర్వే నెంబర్లు మార్చి ఇతరులకు విక్రయిస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళల అభివృద్ధి, సాధికారత కోసం కృషిచేద్దాం

**- ఎస్పీ. వి.విద్యాసాగర్ నాయుడు**



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల మార్చి 8న జరగనున్న 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'లో భాగంగా మార్చి 1 నుండి 8 వరకు మహిళా సాధికారిత వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ . వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో మార్చి 6 న నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ . వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ – అంతర్జాతీయ మహిళా దినోత్సవంనుపురస్కరించుకొని రాష్ట్ర డిజిపి . హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ ఆదేశాలతో, కర్నూల్ రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపిఎస్ సూచనలతో, జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలను మార్చి 1నుండి 8వ తేదీవరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మహిళల భద్రత, రక్షణ, సమానత్వం, అభివృద్ధి, సాధికారత కృషి చెయ్యాలన్న సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించామని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా మార్చి 6న ఓపెన్ హౌస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమాలన్నీ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళల స్వీయరక్షణ, ఆనందంగా జీవించేందుకు అవలంభించాల్సిన విధానాలను, వ్యాస రచన పోటీలను, వకృత్వ పోటీలను, చిత్ర లేఖనం పోటీలు, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాన్నివిద్యార్థినులు సందర్శించే విధంగాను, మహిళల గౌరవాన్ని పెంపొందించే లా, కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున (మార్చి 8న) జిల్లా కేంద్రంలో మహిళా, శిశు సంక్షేమశాఖ మరియు ఇతర శాఖల సహకారంతో పెద్ద ర్యాలీని నిర్వహించి, వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేస్తామని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని తిలకించేందుకు వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన విద్యార్థినులతో జిల్లా ఎస్పీ మరియు ఇతర పోలీసు అధికారులు మమేకమై విధి నిర్వహణలో పోలీసులు వినియోగిస్తున్న వివిధ రకాల అత్యాధునిక ఆయుధాల గురించి, బాంబ్ డిస్పోజల్స్ పరికరాలు, సాంకేతికత గురించి వివరించారు. అనంతరం విద్యార్థినులు జిల్లా పోలీసు కార్యాలయంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం, అదనపు ఎస్పీ కార్యాలయం, వివిధ విభాగాల కార్యాలయాలను సందర్శించి అక్కడ విధి నిర్వహణ గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ కార్యాలయంలో ఉండగా విద్యార్థినీలు ఎస్పీ గారి కార్యాలయంలోకి వెళ్లి సందర్శించారు, ఎస్పీ వారితో మమేకమై ముచ్చటించి చదువు పట్ల విద్యార్థినీలకు స్ఫూర్తిని నింపారు. పోలీసుశాఖ పట్ల ఆసక్తిని పెంచేందుకుగాను ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని తిలకించేందుకు రాయచోటి పట్టణ పరిధిలోని విఆర్, శ్రీసాయి, నలంద, పార్థ, భాష్యం, రాజు స్కూల్ విద్యార్థినిలు, రాయచోటి రూరల్ పరిధిలోని, చిన్నమండెం మోడల్ స్కూల్, వీరబల్లి కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలు పాల్గొనగా, విద్యార్థినిలకు, నీరు, మజ్జిగ, అరటి పండ్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఐ. రవిశంకర్ రెడ్డి, ఆర్ఐ లు, వి.జె.రామకృష్ణ, యం .పెద్దయ్య, ఎఆర్ మరియు సివిల్ పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపు వైభవంగా శ్రీశని భగవానునికి విశేషపూజలు

**- ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వెల్లడి**



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** పీలేరు నియోజకవర్గం, వాల్మీకిపురంలో వెలసిన శ్రీకార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయము పడమర పొలిమేర ధర్మపథం రేపు ఉదయం 7.30 గంటల నుండి శ్రీశని భగవానునికి మహాతైలాభిషేకం, ఏకవారరుద్రాభిషేకం,తదుపరి శనిదోష నివారణార్థం మహాకాళ శని మృత్యుంజయ హోమము అత్యంత వైభవంగా నిర్వహింపబడునని,ఏలినాటి,వక్ర,జన్మ,అష్టమ, అర్ధాష్టమ,కంటక శని దోషములున్నవారు ఈ కార్యక్రమంలో పాల్గొనిన యడల సమస్త దోషాలు తొలగి భగవంతుని అనుగ్రహము పొందుదురని శ్రీషిర్డీ సాయి సాలిగ్రామ తిరునారాయణా ధార్మిక సేవా ట్రస్ట్,ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారు.మరిన్ని వివరాలకు 6301565571, 9985733810, 9985411591 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవర్ల మురళికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

**- మదనపల్లె వడ్డెర సంఘం నాయకులు డిమాండ్**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** వడ్డెర కులస్తులకు ఒక ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని,మదనపల్లె వడ్డెర సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురు వారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు,బలహీన వర్గాలకు సముచిత ప్రాధాన్యమివ్వడం సంతోషకరమైన విషయమని మదనపల్లె వడ్డెర సంఘం నాయకులు జరిపిటి రెడ్డెప్ప,దేరంగుల శ్రీనివాసులు,ఇడగొట్టి రెడ్డిశేఖర్ (డ్యాన్స్ రెడ్డెప్ప),తమ్మిశెట్టి రామకృష్ణ,మేకల రెడ్డి శేఖర్,గుణభూషణ్ పల్లపురెడ్డెప్ప, గుండ్లూరి రామ్మోహన్,బి.వెంకట నారాయణ,జె.నాగరాజు, సి.సిద్ధప్ప,హొటల్ శంకర,పూజారి ఆంజి,ఏ.శ్రీనివాసులు,పి.రెడ్డి శేఖర్లు హర్షం ప్రకటించారు. ఎమ్మెల్యేల కోటాలో నియమించబడే ఎమ్మెల్సీ స్థానాలలో కనీసం ఒకటి వడ్డెర కులస్తులకు కేటాయించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. జనాభా గణన చేసినట్లయితే ఎవరి జనాభా ఎంతో పూర్తి వివరాలు తెలుస్తాయని,ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తరతరాలుగా ట్రైబ్స్,డినోటిఫైడ్ ట్రైబ్స్ గా వున్న వడ్డెరలను వెనుక బడిన తరగతులలోకి నెట్టబడటంతో అతి పేదరికంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలలో వడ్డెరలు షెడ్యూల్ కులాలు,తెగలలో ఉన్నారని తెలుగు రాష్ట్రాలలో వెనుకబడిన తరగతుల్లోకి నెట్టి వేయబడ్డారని తెలిపారు. వడ్డెరలను ఎస్సీ,ఎస్టీ,డి.ఎన్.టి,ఎంబీసీ ఇలా ఏ విభాగంలోనికి చేర్చినా అభ్యంతరం లేదన్నారు. అయితే తప్పక రిజర్వేషనన్లు అమలు చేయాలని కోరారు. వడ్డెర్లపై దాడులు,దౌర్జన్యాలు,దోపిడి సర్వసాధారణం అయిపోయినందున తమ రక్షణకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురవంక తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి తమ్మిశెట్టి రామకృష్ణ,వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# 9న ఉచిత కంటి వైద్య శిబిరం

**రామాపురం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ లో ఈ నెల 9వ తేదీ ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహిస్తున్నట్లు రాయచోటి లైన్స్ క్లబ్ క్యాంపు ఆర్గనైజర్లు ఆంజనేయ రెడ్డి మిక్కిలినేని ప్రసాద్ నాయుడు తెలిపారు మండల కేంద్రంలోనిశ్రీ వెంకటేశ్వర హైస్కూల్ ఆవరణంలో తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి మధురై అరవింద కంటి ఆస్పత్రి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి 1గంలవరకుకంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కంటి సమస్యలున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆటోకార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**- ఆటోలు నిలుపుకోవడానికి పార్కింగ్ స్థలాలు కేటాయించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు ప్రయాణికులను గమ్యస్థలానికి చేరవేస్తూ రైతుల పంటలను మార్కెట్లో చేర్చడంలో కీలకపాత్ర పోసిస్తూ ప్రభుత్వానికి కోట్ల రూపాయలు పన్నులు చెల్లిస్తున్న ఆటోడ్రైవర్లకు పిఎఫ్,ఈఎస్ఐ పెన్షన్లతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మదనపల్లి స్థానిక సంతగేటులోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రెడ్డప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు భారీగా చలానాలు పెంచుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డీజిల్ పెట్రోల్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ 30 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆటోల మీద ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని కోరారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఆటో స్టాండ్లు మరియు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని కోరారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తే ఆ సందర్భంగా ఆదాయం కోల్పోయే ఆటో డ్రైవర్లకు క ప్రత్యామ్నాయం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తారని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 894 గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీం బాషా,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్రీ సురేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి,ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముబారక్,అధ్యక్షుడు రెడ్డెప్ప,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల ఆటోడ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు నాగేశ్వరరావు,వెంకటేష్, రమణ,మస్తాన్,శివ శంకర,గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.




# మిట్స్ విద్యార్థులకు టెక్ ఇంటెలెక్ట్ ఛాలెంజ్ పోటీలు

**- కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి**





కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు టెక్ క్లబ్ వారు గురువారం కళాశాలలోని విద్యార్థులకు టెక్ ఇంటెలెక్ట్ ఛాలెంజ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సాంకేతిక మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పరీక్షించడానికి మరియు పెంచడానికి ఉపయోగపడుతుంది. ఈ పోటీలు మూడు దశలు నిర్వహించగా,ప్రతి ఒక్కటి సమస్య-పరిష్కారం,డీబగ్గింగ్ మరియు కోడింగ్ నైపుణ్యం యొక్క విభిన్న అంశాలను అంచనా వేయడానికి రూపొందించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. మొదటి దశలో ఐకాన్ ఐక్యూ,లాజికల్ రీజనింగ్,సాంకేతిక పరిజ్ఞానం మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలపై దృష్టి సారించడం,చిక్కులను పరిష్కరించడం మరియు సాంకేతిక సంబంధిత ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం ద్వారా వారి విశ్లేషణాత్మక సామర్థ్యాలను ప్రదర్శించారు. రెండవ దశలో పాల్గొనేవారు తప్పు కోడ్‌ను పరిష్కరించడం మరియు తార్కిక లోపాలను గుర్తించడం వంటివి చేయబడ్డారు. ఈ ఛాలెంజ్ సమయ పరిమితిలోపు లోపాలను సమర్థవంతంగా విశ్లేషించడం,గుర్తించడం మరియు సరిదిద్దడంలో పాల్గొనేవారి సామర్థ్యాన్ని పరీక్షించుకోవచ్చునన్నారు. మూడవ దశలో కోడ్ క్లాష్,మూడు క్లిష్టమైన ప్రోగ్రామింగ్ సమస్యలను కలిగి ఉన్న కోడింగ్ ఛాలెంజ్. ఈ రౌండులో పాల్గొనేవారి అల్గారిథమిక్ ఆలోచన,కోడింగ్ నైపుణ్యం, సమయ పరిమితులలో సమస్య-పరిష్కార సామర్థ్యాన్ని ప్రదర్శించిన వారు విజేతలుగా నిలిచారని ఆయన అన్నారు. ఈ కార్యకమంలో టెక్ క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మగేష్ కుమార్,స్టూడెంట్ ప్లేసెమెంట్ కో-ఆర్డినేటర్ డి.గీతిక పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన నూతన ప్రొబేషనరీ మహిళా ఎస్ఐలు

**-నిర్భయంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించండి**

**-ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించండి**

**-జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :**అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం అన్నమయ్య జిల్లా కు కేటాయించిన నలుగురు మహిళా ప్రొబేషనరీ ఎస్ఐ లు గురువారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనేపధ్యంలో ఎస్పీ నూతనంగా పోలీస్ శాఖలోకి అడుగుపెడుతున్న ప్రొబేషనరీ ఎస్ఐ లకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్భయంగా, నిష్పక్షపాతంగా, క్రమశిక్షణ, నిజాయతీ, పారదర్శకత, జవాబుదారీ తనం పాటిస్తూ, బాధితులకు న్యాయం, ముద్దాయిలకు శిక్షలు పడేలా పని చేయాలని సూచించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులను నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విధినిర్వహణలో టెక్నాలజీని ఉపయోగించి ఉత్తమ ఫలితాలను రాబట్టి ప్రజలకు మరింత సేవ చేసేలాగా చూడాలని, ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, పి.జి.ఆర్.ఎస్. ఫిర్యాదులను అప్లోడ్ చేయువిధానం, ఎఫ్.ఐ.ఆర్., ధర్యాప్తునకు సంబందించిన రికార్డులను రాయడం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి, కేసులను ఏవిధంగా ఛేధించాలి, సి.సి.టి.ఎన్.ఎస్., డ్రోన్స్ ను ఉపయోగించడం, క్లౌడ్ పెట్రోలింగ్, సి.సి.కెమెరాలను ఉపయోగించు విధానం గురించి, పహారా బీట్ గురించి, ఎన్.డి.పి.ఎస్. కేసులలో చేయవలసిన విధుల గురించి, కేసు డైరీ రాయడం, నేర స్థలాన్ని ఏవిధంగా పరిశోధించాలి, బంధోబస్త్ ఏవిధంగా వేయాలి, ఏ విధంగా నిర్వహించాలి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్లో నిర్వహిస్తున్న వివిధ క్రైమ్ రికార్డ్స్ లను ఏ విధంగా నిర్వహించాలి మొదలగు అంశాల గురించి క్షుణ్ణంగా నేర్చుకోవాలని, ఎక్కడా ఏవిధమైన అనుమానం వచ్చిన వెంటనే సీనియర్ అదికారులను అడిగి తెలుసుకుని నివృత్తి చేసుకోవాలని తెలియజేశారు. జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ప్రొబేషనరీ మహిళా ఎస్ఐలు దొంతుల. తేజస్విని, బానోతు. శ్రీప్రియ, చిత్తూరు. సుస్మిత, పోకల.హారిక ఉన్నారు.



# కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతికి మాతృవియోగం

**- నివాళులర్పించిన పలువురు ప్రముఖులు**

మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తల్లి పసుపులేటి చెన్నమ్మ (98) వయోభారంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పట్టణంలోని పలువురు రాజకీయ నాయకులు,ప్రముఖులు చిప్పిలిలోని పసుపులేటి చలపతి నివాసానికి చేరుకొని చెన్నమ్మ భౌతికకాయానికి నివాళులర్పించారు. వైఎస్సార్సీపి మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహ్మద్,మల్లయ్యకొండ మాజీ ఛైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, గంగారపు రామదాస్ చౌదరి,టిడిపి రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దొరస్వామి నాయుడు, విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు,బోయపాటి మురళి నాయుడు,కువైట్ మాధవ రెడ్డి,సాయి శేఖర్ రెడ్డి,బీవైఎస్ పునీత్,అనంత మునిశేఖర్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి మహేష్ బాబు ఇతర ప్రముఖులు చెన్నమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పసుపులేటి చలపతి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం అశ్రునయనాల మధ్య చెన్నమ్మ అంత్యక్రియలు నిర్వహించారు.





## మామిడికి ఫ్రూట్ కవర్లు ఎంతో లాభదాయకం

### -జయ భరత్ రెడ్డి



**సిద్ధవటం మేజర్ న్యూస్:** మామిడిలో ఫ్రూట్ కవర్స్ ను వాడడం వలన నాణ్యమైన దిగుబడులు రావడంతో పాటు తామర పురుగు, తేనె మంచు పురుగు మరియు పండు ఈగ నుంచి రక్షణ ఉంటుంది. అలాగే అధిక ఎండ నుండి, వడగండ్ల వాన నుండి కాపాడుకోవచ్చు. మామిడి తోటల్లో కాయలు నిమ్మకాయ, కోడిగుడ్డు సైజులో ఉన్నప్పుడు గాలి చొరబడకుండా తొడిమ వరకు కట్టుకోవాలి. కాయలు మంచి సైజు రావడం తో పాటుగా నాణ్యత గా ఉంటాయి. 50 శాతం రాయితీ తో గరిష్టంగా 1 హెక్టార్ కు 10 వేల కవర్లకి వర్తిస్తుంది. ఈ అవకాశాన్ని మామిడి రైతులు అందరు తప్పక వినియోగించుకోవాలని ఉద్యాన అధికారి జయ భరత్ రెడ్డి తెలియజేసారు.

## ప్రతి రైతు పకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గు చూపాలని ఓబులవారిపల్లి మండలం వ్యవసాయ శాఖ అధికారిణి కవిత కోరారు. ఓబులవారిపల్లి మండలం కొర్లకుంట పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆవు పేడ, మూత్రంతో బీజామృతము, ఘన ద్రవ జీవామృతం తయారు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. వీటివల్ల పొలానికి అధిక శక్తి సమకూరుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాలనుండి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 9న నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట



**రామాపురం మేజర్ న్యూస్:** మండలంలోని హసనాపురం పంచాయతీ ఎర్రంగి వాండ్లపల్లి లో ని మూడు రోడ్ల జంక్షన్ వద్ద శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో ఈ నెల 9న నూతన ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ ధర్మకర్త ఆది రెడ్డి తెలిపారు . ఈ ప్రతిష్ట కార్యక్రమం ఈనెల ఏడవ తేదీ నుండి 9వ తేదీ వరకు 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ధ్వజస్తంభం విగ్రహ దాతలు సుబ్బారెడ్డి ధర్మపత్ని మాధవిలు ఆలయానికి వితరణ చేశారు . ఈ మూడు రోజులు ఆలయంలో నిత్య పూజలు గణపతి స్వస్తివాచనం భగవత్ ప్రార్థనలో జపాలు, హోమాలు వేద పారాయణం లఘు పూర్ణహోతి 9న ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు ధ్వజ విగ్రహ ప్రతిష్ట నిర్వహించబడుతుందన్నారు అనంతరంఅన్నదాన కార్యక్రమం తో పాటు తీర్థప్రసాదాలు ఇవ్వడం జరుగుతాయన్నారు .

## డంపింగ్ యార్డులు బృందావనాలుగా మారాలి

### -డి ఎల్ పి ఓ నాగరాజు.

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం లోని డంపింగ్ యార్డులు (చెత్త సేకరణ కేంద్రాలు) మార్చిలోగా ఆకర్షణీయమైన బృందావనాలుగా తయారు చేయాలని డి ఎల్ పి ఓ నాగరాజు కార్యదర్శి లను ఆదేశించారు. గురువారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లి, కన్నెమడుగు, కోటకొండ, తంబళ్లపల్లె డంపింగ్ యార్డులను తనిఖీ చేశారు. పలుచోట్ల చెత్త సేకరణ తో పాటు డంపింగ్ యార్డుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఈఓఆర్డి దిలీప్ కుమార్ నాయక్ లతో కలిసి కార్యదర్శుల సమీక్ష లో పాల్గొన్నారు. ప్రతి గ్రామం నుండి చెత్త సేకరణ జరగి డంపింగ్ ఎరువుగా మార్చాలని, యార్డులో పరిశుభ్రత తో పాటు మొక్కలు పెంచి వాటిని నిజమైన బృందావనాలుగా తీర్చి దిద్దాలన్నారు. పంచాయతీలలో ఇంటి పన్ను వసూళ్లతో పాటు ఆదాయ వనరులను గుర్తించి గ్రామాలలో ని వీధిలైట్లు, గ్రీన్ అంబాసిడర్ల జీతాలు, మౌలిక సదుపాయాల పై దృష్టి సాధించాలన్నారు. పన్ను, ఆదాయ వనరుల సేకరణలో తంబళ్లపల్లె కార్యదర్శి రామకృష్ణ పనితీరును ఆయన ప్రశంసించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.








## శాస్త్రబద్ధంగా జల కలశ కార్యక్రమం

**ఒంటిమిట్ట మేజర్ న్యూస్:** ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయంలో టిటిడి పరిరక్షణలో ఆలయ అర్చకులు శ్రీ కోదండ రామస్వామి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రెండవ రోజు గురువారం శాస్త్రక్తంగా స్వామివారి జల కలిస కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు పాంచ రాత్ర ఆగమ ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో వేదమంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాలతో బావి వద్దకు బయలుదేరడం జరిగింది. అనంతరం మంత్రోచ్చారణతో కుంభ కలిశాలకు పవిత్ర జలాన్ని తీసుకున్నారు. పవిత్ర జలాన్ని ఆలయంలోకి తీసుకొని వచ్చారు. జలాన్ని యాగశాలలో ప్రత్యేకంగా ప్రతిష్ఠించడం జరిగింది. మహాకుంభ, ఉపకుంభ, చక్రాబ్జా మండలారాధన, పరివార కుంభారాధనల అనంతరం మూర్తి హోమాలు నిర్వహించారు. స్వామివారికి నివేదన, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాంప్రదాయ బద్ధంగా వేద మంత్రాలు నడుమ అర్చకులు రెండవ రోజు సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం భగవత్ పుణ్యావాచనము, అగ్ని ప్రతిష్టాపన లోకాను గ్రహం కొరకు మనోన్మాన శాంతి హోమం నిర్వహించారు. శ్రీమద్రా మాయణ పారాయణాన్ని పటించారు. ఈ ఉత్సవాల్లో టీటీడీ వారు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. కోలాటాలు, భక్తి గీతాలు సర్వజనులను ఆధ్యాత్మికం వైపు ప్రభావితం చేశాయి. రామ నామాలతో ఆలయమంతా మార్మోగింది. సాయంత్రం చితస్థానార్చనము, సహస్ర కలిసాదివాసము, వేదాది పారాయణం ,మూర్తి హోమము, పరివార దేవతల ఆవాహన, పూర్ణాహుతి, శాత్తుబలి, ఇతర కార్యక్రమాలను అర్చకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి పరివేక్షకులు, భక్తులు పాల్గొన్నారు.







## పవన్ జోలికి వస్తే కూటమితో తగిన గుణపాఠం

### -జనసేన మండల నాయకుడు నరసింహులు.

తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: దేశంలోనే 100% ఫలితాలతో రికార్డు సృష్టించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జోలికి వస్తే భవిష్యత్తులో వైకాపాకు కూటమితో తగిన గుణపాఠం చెప్తామని మండల జనసేన పార్టీ నాయకుడు ఎద్దుల నరసింహులు విమర్శించారు. గురువారం ఆయన కూటమి నాయకులతో కలసి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టే స్థాయికి చేర్చిన నీవా నీతి వాక్యాలు మాట్లాడేది రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి చేస్తున్న కృషికి నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల విజయమే నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో వైకాపా అడ్రస్సు గల్లంతు ఖాయమని కూటమిపాలనలో ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్ర గా దేశంలోనే అగ్రగామిగా నిలిచేంతవరకు ఏ దుష్టశక్తి ఆపలేదని ధీమా వ్యక్తం చేశారు. చేతనైతే చేసిన తప్పుకు లెంపలేసుకుని ప్రజాసేవ చేయాలని కూటమి జోలికొస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. ఆయన వెంట జనసేన, తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాఫ్ట్ బాల్ క్రీడా నందు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మార్చి 04 సుండుపల్లి మండలంలోని 2024 25 సంవత్సరాల గాను మహారాష్ట్రలో జరిగిన 68వ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో భవిష్యత్తు జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థిని బేబీ, ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థి అంజనేయులు ప్రతిభ కనబరిచినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుండుపల్లి మండలం వ్యాప్తంగా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారిని గుర్తించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని అలాగే జిల్లాలో కూడా ఉన్న క్రీడాకాలను గుర్తించి జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంటుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయన్న, పిడి లు రాధా రాణి, రవీంద్ర రాజు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోదరుడు శేఖర్

**చిట్వేలి మేజర్ న్యూస్:**చిట్వేలి ఈరోజు ఉదయం ఆర్కే కళ్యాణమండపం నందు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు లింగం లక్ష్మీకర్ సోదరుడి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి%ఢ% రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ %ఢ% మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు సోదరుడు కొరముట్ల శేఖర్, ఈ కార్యక్రమంలో దామర్ల సిద్ధయ్య, డివి రమణ, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా చేస్తే షీట్స్ ఓపెన్ చేస్తాం

## -కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు



**సిద్దవటం మేజర్ న్యూస్:** ఇసుక అక్రమ రవాణా చేస్తే వాహనదారులపై షీట్స్ ఓపెన్ చేస్తామని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. సిద్దవటం స్థానిక పోలీస్ స్టేషన్ ను గురువారం కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వాహనాలను మైన్స్, ఆర్టీఓ లకు పంపడంతో పాటుగా షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. భాకరాపేటలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులకు సూచించారు. వేసవి కాలంలో బయట ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు విలువైన బంగారు ఆభరణాలను బ్యాంకు లాకర్ లో పెట్టుకోవాలన్నారు. బయటి ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగతనాలు జరగకుండా ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్రికెట్ బెట్టింగ్ లు, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సీఐ టి బాబు, ఇంచార్జి శివ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# విశ్వమానవ అధికార పరిషత్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విశ్వేశ్వర్ నాయుడుకు చిరు సత్కారం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** ఈరోజు ఉదయము రైల్వే కోడూరులోని పారిశ్రామికవేత మాచినేని విశ్వేశ్వర్ నాయుడు ని మర్యాదపూర్వకంగ కలిసి శాలువా కప్పి వారికి ఆంధ్ర రాష్ట్ర గౌరవ రత్న అవార్డు మొమెంటో వారికి అందించిన ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మస్తాన్ సాహెబ్, ఆంధ్ర రాష్ట్ర కార్యదర్శి యాంటీ కరప్షన్ సెల్ సయ్యద్ జుల్ఫికర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు అంకిపల్లి శివకుమార్, అన్నమయ్య జిల్లా ఇన్చార్జి షేక్ మహమ్మద్ అజీమ్ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# నూతన గృహ ప్రవేశానికి హాజరైన కె కె చౌదరి



**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేలి మండలం, మైలపల్లి పంచాయితీ, గొల్లపల్లి గ్రామము నందు టిడిపి యువత నాయకుడు రాయపు చంద్ర మౌళి యొక్క నూతన గృహప్రవేశం మరియు వరలక్ష్మి వ్రతం పూజా కార్యక్రమంలో సతీసమేతం గా చైర్మన్ కె కె చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె చౌదరి మాట్లాడుతూ రాయపు చంద్రమౌళి నిస్వార్థ కార్యకర్త అని, ఈలాంటి కార్యకర్తలు టిడిపి లో వుండడం పార్టీ చేసుకున్న అదృష్టం అని, అందుకే కుటుంబ సమేతంగా హాజరయ్యామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చంద్రవౌళి ఆహ్వానం మేరకు చిట్వేలి మండలంలోని టిడిపి ముఖ్య నాయకులు కట్టా లోకేష్, కాకర్ల నాగార్జున, బాలు రెడ్డయ్య, బుంగటావుల రాజశేఖర్, కాటూరి నరసింహులు, ఏం. నరేష్ కుమార్, వలసాని గుండాలయ్య యాదవ్, చేతిపట్టు పెంచల్ రెడ్డి, కస్తూరి శ్రీధర్, దుగ్గిన వెంకటయ్య, వెంకటేశ్వర రాజు, ఏదోటి వెంకటేష్, రవీందర్ రాజు, శంకర్ రాజు, సుబ్బ రాజు, వరుణ్ రాజు, శివప్రసాద్ గౌడ్, బాలకృష్ణ యాదవ్, హరినాథ్ రెడ్డి, మురళి, చిన్నా, వాసు, సాయి, సుబ్బరామయ్య, పెంచలయ్య, అద్భుత కుమార్, కరీం భాషా, దేరంగుల భాను, బాలు, శ్రీను, సుబ్రమణ్యం, శివ నారాయాణ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

**- ఆ పార్టీ రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ అతికారి క్రిష్ణ పిలుపు**



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మార్చి 14న పిఠాపురంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ పండుగ జరుగుతున్న నేపథ్యంలో నాయకుల్ని,కార్యకర్తల్ని సమన్వయ పరిచేందుకు రాజంపేట పార్లమెంటు నియ్మెజకవర్గాల పరిధిలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం మదనపల్లె పట్టణంలోని శేషసాయి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి క్రిష్ణ హాజరుకాగా ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు కార్యకర్తలు నాయకులు వీరమహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు వర్గాలు విడనాడి ఏకతాటిపైకి వచ్చి పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. కష్ట పడిన వారిని పార్టీ అధక్షులు పవన్ కళ్యాణ్ కచ్చితంగా గుర్తిస్తారని వారికి సముచిత స్థానం కల్పిస్తారని చెపుతూ మార్చి 14న జరిగే ఆవిర్భావ సభకు భారీగా జనసైనికులు నాయకులు,వీరమహిళలు అభిమానులు తరలి రావాలన్నారు. అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సి.యం హెూదాలో ప్రభుత్వంలో భాగమైన సందర్భంగా 12వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన ప్రసంగాన్ని అధ్యక్షుల వారి దిశానిర్దేశం అందరూ నేరుగా వినాలని కోరారు. అనంతరం ఛలో పిఠాపురం గోడపత్రికలు విడుదల చేశారు. ఈ సమావేశంలరాయలసీమ కో-కన్వినర్ గంగారపు రామదాస్ చౌదరి,రాయలసీమ జిల్లాల కోఆర్డినేటర్ దారం అనిత,ఉమ్మడి చిత్తూరు జిల్లాల ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం,దారం హరిప్రసాద్ లీగల్ సెల్ అమర నారాయణ,రాయల్ గణి,అడపా సురేంద్ర,ధరణి,మల్లిక,సునీత జిల్లా నాయకులు,నియ్మెజక వర్గం,మండలాలలోని జనసేన నాయకులు,కార్యకర్తలు,వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓపెన్ హౌస్ పై పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగాహన




**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:**మండల కేంద్రమైన ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో గురువారం ఓపెన్ హౌస్ పై పోలీసులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసుల విధివిధానాలు బాధ్యతలు, నేర నివారణ పై సమాజ భద్రతపై విద్యార్థులకు వివరించారు. పోలీసుల ఆహ్వానం మేరకు శ్రీ సాయి భారతి పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పోలీస్ స్టేషన్లో నిర్వహించే ఓపెన్ హౌస్ లో పాల్గొన్నారు. పోలీసుల యొక్క బాధ్యతలను, పని విధానాన్ని విధి నిర్వహణలో ప్రజలను రక్షించే పాత్రను విద్యార్థులకు సమగ్రంగా తెలిపారు. పోలీస్ స్టేషన్లోని నేర విభాగం, కేసు దర్యాప్తు చేసే విధానం, కేసుల నమోదు, ముద్దాయిలను కౌన్సిలింగ్ చేసే విధానం ,కమాండింగ్ కంట్రోల్, సాంకేతిక వాడుక తదితర విషయాలపై వివరించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు ,కమ్యూనికేషన్ పరికరాలు, సాంకేతిక విధానాలను విద్యార్థులు ఆసక్తికరంగా పరిశీలించడం జరిగింది. ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలు, మత్తుపదార్థాల దుర్వినియోగం, ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలు, మహిళల భద్రతపై క్షుణ్ణంగా తెలియజేశారు. విద్యార్థులు అవగాహన సదస్సులో సందేహాలు వచ్చినప్పుడు ధైర్యంగా పోలీసులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లోని విభిన్న విభాగాలను పరిశీలిస్తూ పోలీసుల కృషిని గుర్తించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి పోలీసు ఉద్యోగంలో చేరి సమాజ సేవ చేయాలనే దృక్పథంతో కొందరు విద్యార్థులు తమలోని భావనలను తెలియజేశారు. విద్యార్థులు శ్రద్ధగా మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అందుకోవాలని సక్రమమైన మార్గంలో నడవాలని తల్లిదండ్రులకు, గురువులకు , జన్మించిన గడ్డకు మంచి పేరు తేవాలని పోలీసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ మోహన్ రావు, ఆనందరావు, హెడ్ కానిస్టేబుల్ దస్తగిరి, సుబ్బరాజు, తదితర పోలీసులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆలయ నిర్మాణము భూమి పూజ

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు స్థానిక పాత బజార్లోని వాసవి కన్యకా పరమేశ్వరి బాలాలయంలో ఈరోజు ఉదయం పునర్ నిర్మాణ కమిటీ ఆహ్వానము 06-03-2025 గురువారం ఈరోజు ఉదయం 09-00 మన కన్యకా పరమేశ్వరీ దేవస్థానం వద్దకు ( బాలాలయం ) ఆర్యవైశ్య సంఘం పాలకవర్గము కమిటీ సభ్యులు - పునర్నిర్మాణ కమిటీ సభ్యులు, యువజన సంఘం మరియు మహిళా మండలి అధ్యక్షురాలు , సభ్యులు హాజరు కావడం జరిగినది, అంతేకాకుండా ఆలయ పురోహితులు హరిశరవణ కుమారస్వామితో నూతన ఆలయ నిర్మాణము, మరియు భూమిపూజ ,శంకుస్థాపన వరకు సుముహూర్తము నిర్ణయించడం జరిగినది. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో కడప జిల్లా మాజీ అధ్యక్షులు మేడ వెంకటసుబ్బయ్య మరియు మాజీ అధ్యక్షులు కామిశెట్టి పార్థసారథి పునర్నిర్మాణ ఆలయ కమిటీ పూర్తి బాధ్యతలు ఆయన తీసుకోవడం జరిగినది, అంతేకాకుండా ఈ గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి ఈ గుడి నిర్మాణం పూర్తయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమకు చెప్పిన పనిని నిర్వహించి ఈ గుడి నిర్మాణం వీలైనంత త్వరగా చేసేందుకు కృషి చేయాలని ఆయన తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా మండలి సభ్యులు మొదలగువారు పాల్గొనడం జరిగినది.



# హాస్టల్ వార్డెన్ కు సోకాస్ నోటీసులు

**కలికిరి మేజర్ న్యూస్ :** మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించని వార్డెన్ రవీంద్రకి సోకస్ నోటీసు ఇవ్వాలని సంబంధిత అధికారికి కమిషనర్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్సీ హాస్టల్లో రాష్ట్ర ఫుడ్ కమిషన్ విజయ ప్రతాప్ రెడ్డి ఉదయం ఎనిమిది గంటలకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు మెనూ సక్రమంగా ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులు హాస్టల్ వార్డెన్ సక్రమంగా ఆహారం ఇవ్వడం లేదని, నెలలో మూడు సార్లు చికెన్ పెట్టవలసి ఉండగా రెండుసార్లు పెడుతున్నారని, అది తక్కువ మోతాదులో పెడుతున్నారని, అలాగే పాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఫిర్యాదు చేశారు. దీంతో ఆగ్రహించిన ఆయన హాస్టల్ వార్డెన్ వి రవీంద్ర పై మండిపడ్డారు. వెంటనే సంబందింత అధికారులకు ఫోన్ చేసి రవీంద్ర కి సోకాస్ నోటీసులు ఇప్పించారు. ప్రభుత్వం సూచించిన విధంగా హాస్టల్ విద్యార్థులకు మెనూ ఇవ్వాలని అదే ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం ఎం జె పి ఏ పి బాలికల పాఠశాలను ఆయన సందర్శించి హాస్టల్లోని వంట గదులను పరిశీలించారు. వంట సరుకులను నిల్వచేసే గదిని పరిశీలించి, వంట చేసే విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో సమావేశం నిర్వహించి ఫుడ్ కమిషన్ ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థికి తన చేతులు మీదగా 2000 రూపాయల వాచ్ గిఫ్ట్ గా ఇవ్వాలని, దానికి సరిపడు నగదును ప్రిన్సిపల్ సోమశేఖర్ రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు కరిముల్లా, నాగార్జున రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ భారతి, సిఆర్పి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులు హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోండి

**-ఎంఈఓ త్యాగరాజు.**

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** 2025 ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల హాల్ టికెట్ల సౌకర్యార్థం సంబంధిత హెడ్మాస్టర్ల లాగిన్ లో సోమవారం నుండి అందుబాటులో ఉంటాయని ఎంఈఓ త్యాగరాజు తెలిపారు. ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి శ్రీనివాసరెడ్డి, ఆదేశాల మేరకు పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్ల ను వాట్సాప్-మనమిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. అభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 9552300009కి హాయ్ సందేశం పంపి తమ సేవను ఎంచుకొని క్లిక్ చేసి విద్యా సేవలు ఎంచుకొని ఎస్ఎస్సి హాల్ టికెట్ను ఎంచుకోవాలన్నారు. అనంతరం అప్లికేషన్ నెంబరు, చైల్డ్ ఐడి, పుట్టిన తేదీ నమోదు చేసి స్ట్రీమ్ ను ఎంచుకొని మీ వాట్సాప్ నెంబర్ లో మీ హాల్ టికెట్ ను స్వీకరించడానికి కన్ఫామ్ పై క్లిక్ చేయాలన్నారు. ఈ వివరాలపై సంబంధిత ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల హాల్ టికెట్ల పూర్తి వివరాలు సరి చూసి ఎలాంటి లోపాలున్న వెంటనే ఈమెయిల్ ద్వారా ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ కె.వి శ్రీనివాసులు రెడ్డి గారి దృష్టికి తీసుకు వెళ్లాల్సి ఉందన్నారు.

## ఇన్స్పైర్ మానాక్ కు 2025 లో ఎంపికైన విద్యార్థిని



**పెనగలూరు, మేజర్ న్యూస్:** చక్రం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏడవ తరగతి చదువుతున్నటువంటి బి. సుమీయ, విద్యార్థిని 2025 సంవత్సరానికి ఇన్స్పైర్ మనాక్ కు ఎంపికైనట్లు పాఠశాల యొక్క ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాలకృష్ణ తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే 10,000 రూపాయల బహుమతిని మా పాఠశాల యొక్క విద్యార్థిని అందుకుంటుందని ఆనందంతో చెప్తూ విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గిరి వరదయ్య. విద్యార్థినిని ప్రశంసించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు బిల్లా హరిప్రసాద్, డి అన్వర్ భాష, ఉపాధ్యాయురాలు,శ్రీవాణి, ఇతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని అభినందించడం జరిగినది.

## రోడ్డు ప్రక్కన పండ్లు అంగళ్లు, అందరికీ ఇక్కట్లు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో తోపుడు బండ్లు పండ్లు అంగళ్లు నిత్యం రద్దీతో నిండిపోవడంతో విద్యార్థులకు పాదాచారులకు వాహనదారులకు పలు రకాల ఇక్కట్లకు గురవుతున్నట్టు పట్టణంలో ప్రజలు బోరును విలపిస్తున్నారు. ముఖ్యంగా టోల్గేట్ వద్దనున్న పండ్ల అంగళ్ళ వారే దాదాపు 5 మంది ఐదు రకాలుగా, బాడుగులు లేకుండా, ఎటువంటి పర్మిషన్లు లేకుండా యదేచ్చగా ఆక్రమణలు చేసి వ్యాపారాలు ఎవరికి వారిగా సాగిస్తున్నారు. ముఖ్యంగా ఇతర ప్రాంతాల నుండి వచ్చి దాదాపు కొన్ని సంవత్సరాలుగా అరటి దోస కళింగర అరటి పండ్లు పలు రకాల పండ్ల అంగళ్లను ఏర్పాటు చేసుకొని పాదాచారు లకు ఎన్నో ఇక్కట్లను ప్రమాదాలను గురి చేస్తున్నారు. పట్టణంలోని టోల్గేట్ సమీపంలో ట్రజరీ కార్యాలయము కనబడకుండా షాపులతో నిండిపోవడం అదేవిధంగా టార్స్ స్పోర్ట్స్ కార్యాలయం కనబడకుండానే మొత్తం అంగళ్ళతో నిండిపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి ప్రత్యక్షంగా కనబడుతున్న ఎటువంటి ఆంక్షలు లేకుండా యెదోచ్చిగా వ్యాపారాలు చేస్తూ పలు కార్యాలయాలకు ఆటంకాలను కలిగించి ఉన్నా పోలీసులు పంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత పోలీసు అధికారులు, టార్స్ స్పోర్ట్స్ అధికారులు, పంచాయతీ అధికారులు చొరవ చూపి పాదాచారులకు వాహనదారులకు ఆటంకాలను కలిగిస్తున్న పండ్ల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## గిరిజన కాలనీలో అందుబాటులో లేని ఐసిడిఎస్ సేవలు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఐ సి డి ఎస్ అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి తిమ్మాయపాలెం ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో అంగన్వాడి సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదని అక్కడ గిరిజన పిల్లలు అంగన్వాడి స్కూలుకు పోవడం లేదని పత్రికలలో వార్తలు వస్తున్నప్పటికీ కూడా ఆ సమస్యను పరిష్కరించడంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు గిరిజన కాలనీ అయినప్పుడు జిల్లా మండల స్థాయి ఉన్నతాధికారులు ప్రత్యేకంగా చొరవ చూపి ఆ ప్రదేశానికి అందవలసిన అన్ని రకాల సౌకర్యాలను సమకూర్చవలసిన అవసరం ఉంటుంది మండలంలోని ఐసిడిఎస్ అంగనవాడి కేంద్రాలు చాలా కేంద్రాలలో పిల్లలు తక్కువగా ఉన్నారని కొన్ని కేంద్రాలలో అయితే ఐదు మంది పిల్లలు కూడా ఉండడం లేదని అయినప్పటికీ కూడా అలాంటి కేంద్రాల పైన ఐసిడిఎస్ ఉన్నతాధికారులు నిర్లక్ష్య వైహరి ప్రదర్శిస్తున్నారు తక్షణమే మండల జిల్లాస్థాయి ఉన్నతాధికారులు తిమ్మాయిపాలెం ఇందిరమ్మ ఎస్టీ కాలనీలో పూర్తి స్థాయిఅంగన్వాడీ సేవలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు లేని పరిస్థితుల్లో అక్కడి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని మండలంలోని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు గిరిజన కాలనీలు అంటే ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు

## ట్రాఫిక్ సమస్య తొందరగా తీర్చండి, ప్రజల ప్రాణాలు కాపాడండి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో సిపిఐ పార్టీ ఆఫీసు లో సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోల మణి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మొగిలి వినయ్ ఎం జయరామయ్య ఓబులవారిపల్లి మండలం కార్యదర్శి మల్లికా రమణ వారు మాట్లాడుతూ హెడ్ క్వార్టర్లు టౌన్ లో నిన్న రాత్రి పడిపోయిన బొగ్గు కార్బన్ ని క్లీన్ చేయడానికి పంచాయతీ అధికారులు పడుతున్న పాట్లు చూస్తుంటే భాదేస్తుందని వారన్నారు. ఇలాంటివి జరగకుండా ఉండాలంటే నేషనల్ గ్రీన్ హైవే రోడ్డు పనులు తొందరగా ప్రారంభించాలని కోరుకుంటూ ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్న రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాను పోలేదని ఆయన అన్నారు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా వైయస్సార్ సిపి పార్టీ గెలిచిన మాజీ ఎమ్మెల్యే కూడా ఈ సమస్యను పరిష్కరించలేకపోయారు. కూటమి ప్రభుత్వంలోనైన ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిస్తున్నాము.నియోజక వర్గ వ్యాప్తంగా సిసి రోడ్లు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న టెంకాయలు కొడుతున్న సిసి రోడ్ల నిర్మాణంలో ముందు ఉన్న ఎమ్మెల్యే మంచి పని చేస్తున్నారు అలాగే మేము మిమ్మల్ని అడిగినందిస్తున్నాము. అలాగే రైల్వే కోడూరు టౌన్ లో ఉన్న ట్రాఫిక్ సమస్యలను కూడా ఒకసారి మీరు దృష్టి పెడితే బాగుంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు కోడూరులో ట్రాఫిక్ సమస్యలు తిర్చడానికి పెద్ద కష్టంతో కూడుకున్న పని కాదని జాతీయ రహదారి 718 ఫోర్ వే హైవే రోడ్డు పనులు త్వరగా ప్రారంభిస్తే చాలా మంచిదని తెలియజేశారు కోడూరు టౌన్ లో ఉన్న ట్రాఫిక్ సమస్యల కోసం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నాం. కోడూరు టౌన్ లో ఉన్న ట్రాఫిక్ సమస్యలపై పైన అలాగే జాతీయ రహదారి హైవే రోడ్డుపైన ఈ సమావేశంలో చర్చించడం అవుతుంది కోడూరు ట్రాఫిక్ సమస్యలు తీరాలంటే హైవే రోడ్డు పనులు తొందరగా పూర్తి చేయాలని చేస్తారని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను నియోజకవర్గంలో పెద్ద సమస్య ట్రాఫిక్ సమస్య అక్కడ ఎందరో పేద ప్రజలు ఆటోలో వెళ్తూ రోడ్డు మీద నడుచుకుంటూ పోతూ ప్రాణాలు కోల్పోతున్నారని అందుకోసం మీరు పెద్దగా కష్టపడాల్సిన పని ఏమీ లేదని గతంలో సాంక్షన్ చేసిన రోడ్డును మీరు భూమి పూజ చేసి ప్రారంభించాలని అలా కాని పక్షములో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు తెలియజేశారు.

## విలేకరుల సమస్యలపై సమిష్టిగా పోరాడుతాం

**-అన్నమయ్య జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షులు గౌనిపల్లి శ్రీనివాసులు**




వీరబల్లి, మేజర్ న్యూస్: జిల్లాలో పత్రికల్లో పని చేస్తున్న విలేకరుల సమస్యలపై సమిష్టిగా పోరాడుతామని జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గౌనుపల్లి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం వీరబల్లి మండల కేంద్రానికి ఆయన రావడం జరిగింది. ఆయనతోపాటు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు నారప రాజు రమేష్ కుమార్ రాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా గౌరవ అధ్యక్షుడు పల్లం తాతయ్య, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సంయుక్త కార్యదర్శి కె వెంకట్రామరాజు రావడం జరిగింది. వీరబల్లి మండలంలో విలేకర్ల సమావేశాన్ని స్థానిక ఎస్వికేఆర్ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న విలేకరుల సమస్యలపై వారు ఆరా తీశారు. అంతేకాకుండా ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిపై చర్చించారు. విలేకరుల హక్కుల కోసం సమిష్టిగా పోరాడుతామన్నారు. పత్రికా విలేకరుల గురించి ఇటీవల వాట్సప్ లలో తప్పుడుగా కథనాలు ప్రచారం పెట్టడం జరిగింది. ఇలా తప్పుడు ప్రచారాలు వాట్సాప్ లలో పెట్టినట్లయితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాలపైన ఎంత దూరమైనా వెళ్తామన్నారు. విలేకరులు అనేవారు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజ సేవ కోసం పాటుపడాలన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధి లాంటివారని వారని తెలిపారు. విలేఖరి అనే ప్రతి ఒక్కరూ నిర్భయంగా నిజాలను పేపర్లలో వ్రాయాలన్నారు. అలా రాసినప్పుడే విలేకరులకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులు విలేకరులపై నిందలు వేస్తూ చిన్నచూపు చూస్తున్నారన్నారు. అలా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమన్నారు. సమాజ శ్రేయస్సులో భాగంగా విలేకరులు కూడా భాగస్వాములాన్నారు. పేపర్లలో పనిచేస్తున్న విలేకరులకు ఎటువంటి జీతాలు ఉండమన్నారు స్వయం ప్రతిపత్తి కలిగిన విలేఖరులు సమాజ సేవ కోసం పాటుపడాలన్నారు. అటు పనిచేస్తున్న విలేకరులపై కొందరు కక్ష సాధింపుల కోసం కొందరి వ్యక్తుల చేత విలేకరులపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అలాంటి వాటిని కూడా తాము గమనిస్తున్నామని త్వరలో ఇలాంటివారు తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. అంతేకాకుండా విలేకరులపై తప్పుడు కేసులు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా విలేకరులుగా చేస్తున్న కొందరిపై ఎస్టీ, ఎస్సీ కేసులు పెట్టే ప్రయత్నాలు చేస్తూ వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని చెప్పారు. సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ నిజాలను బయటకు తీసే వాడే నిజమైన విలేకరి అని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల విలేకరుల సంఘాన్ని వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

## రైతులకు అవగాహన సదస్సు

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మార్చి 04 సుండుపల్లి మండలంలోని మామిడిలో పూత సమయంలో వచ్చే నల్ల తామర పురుగులు మరియు మామిడి పండ్లకు తొడిగించే కవర్ల పైన రైతులకు అవగాహన సదస్సు పెట్టడం జరిగింది.సుండుపల్లి మండలం లో ని తిమ్మసముద్రం మరియు మడితాడు గ్రామాలలోమామిడి పండ్లకు కవర్లు తొడగడం వలన మామిడిలో వచ్చే పండు ఈగను మనం నివారించుకోవచ్చు అలాగే తేనెమంచు పురుగు ,అలాగే మసి తెగులు, బంక తెగుళ్లు ఇటువంటి రోగాల నుంచి మామిడి పండ్లకు ఉపశమనం కలగాలంటే కవర్లను తొడగాలి అదేవిధంగా ఇలా కవర్లు తొడిగిన మామిడికాయలను మనము ఎగుమతి చేసుకోవచ్చు, ఇలా కవర్లు తొడిగిన మామిడికాయలకు మార్కెట్లో కూడా గిరాకీ రేటు ఉంది ,అదే విధంగా ఇట్లా కవర్లు తొడిగిన మామిడికాయలు మంచి నాణ్యతతో, కలర్ తో, రంగు రుచి ,వాసన, కలిగి ఉంటాయి ,ఈ మామిడి పండ్లకు తొడిగే కవర్లను ఉద్యాన శాఖ 50 శాతం సబ్సిడీ ద్వారా ఇస్తున్నది అనగా ఒక ఎకరాకు 4000 కవర్లను రైతులకు అందిస్తున్నది, అలా ఒక్కొక్క రైతు సోదరునికి రెండున్నర ఎకరాల వరకు ఇవ్వడం జరుగుతుంది. ఒక్కొక్క కవరు ఖరీదు రెండు రూపాయల 20 పైసలు ఇందులో రైతు వాటా ఒక్క రూపాయి 20 పైసలతో తీసుకోవాలి. ఇంకొ రూపాయిని ప్రభుత్వం సబ్సిడీ కింద ఇస్తున్నది అనగా 4000 కవర్లకు గాను 4800 రూపాయలు రైతువాటా చెల్లించి కవర్లను తీసుకోవాలని సూచిస్తున్నాము. మీరు ఈ కవర్లు కావాలని వచ్చేటప్పుడు భూమి పాసు బుక్కు జిరాక్స్ ,ఆధారు, అకౌంటు జిరాక్స్, చిన్న పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తీసుకుని మీకు దగ్గరలో ఉన్న మీ రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం మండల ఉద్యాన శాఖ అధికారి యన్. వనిత. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ నిపుణులు మరియు ఆర్ఎస్కే సిబ్బంది పాల్గొనడం పాల్గొన్నారు.



# ప్రతి పక్ష హెూదాలేదని జగన్ మానసిక పరిస్థితి బాగాలేదేమో?

**-11 సీట్లు వచ్చిన బుద్ధి రాలేదు,,, -ఈ అహంకారమే దారుణ ఓటమికి కారణం,,,**

**-జగన్ రెడ్డిపై ధ్వజమెత్తిన యల్లటూరు శ్రీనివాస రాజు**



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** ప్రతిపక్ష హెూదా తగ్గలేదని ఆవేదనలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేనట్టు ఉందని, 11 సీట్లు వచ్చినా ప్రజలు దారుణ పరాజయం రుచి చూపించిన అహంకారం ఏమాత్రం తగ్గలేదని రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాసరాజు జగన్ పై ధ్వజమెత్తారు. గురువారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేనపార్టీ అధినేత , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని నోటికొచ్చినట్టు మాట్లాడిన జగన్ రెడ్డి కి మానసిక పరిస్థితి బాగోలేదు కాబట్టి గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారని జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు విమర్శించారు. జనసేనపార్టీ పోటీచేసిన ప్రతిచోట గెలిపించి వంద శాతం స్ట్రైక్‌రేట్‌వున్న నాయకులు పవన్ కళ్యాణ్‌ని చూసి భయపడుతు న్నారని అర్థమవుతుంది అని యల్లటూరు శ్రీనివాస రాజు అన్నారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అడ్డదిడ్డంగా ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి దోచుకున్న డబ్బుతో అహంకారం గర్వం ఇంకా తగ్గలేదనీ,ఎన్నికలలో ప్రచారం చేసేటప్పుడు పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పారు నిన్ను అధఃపాతాలానికి తొక్కకపోతే నాపేరు పవన్ కళ్యాణ్ కాదు అని చెప్పి నేడు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశారనీ, నువ్వు చర్లపల్లి జైలుకి ఎక్కువ తీహార్ జైలుకి తక్కువ అది తెలుసుకొని పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడితే బాగుంటుంది లేకపోతే రాబోయే రోజుల్లో ప్రజలు నీకు తగిన బుద్ధి చెబుతారని యల్లటూరు శ్రీనివాస రాజు హెచ్చరించారు.

# తన్విశ్రీ స్కానింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణం హరినాథ వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన తన్విశ్రీ స్కానింగ్ సెంటర్‌ను గురువారం రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. పట్టణంలోని హరినాథ వీధిలో డాక్టర్ కర్నాటి శ్రీనివాస్ చే ఏర్పాటయిన స్కానింగ్ సెంటర్ లో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాయచోటిలో యుఎస్‌జి స్కానింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయ మన్నారు. పేద ప్రజలు అధికంగా ఉన్న ప్రాంతం కాబట్టి తక్కువ ధరలతో సేవలు అందించాలని కోరారు. నాణ్యమైన సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని యాజమాన్యానికి సూచించారు.








# ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్‌గా పవన్ కళ్యాణ్

**-ఆంధ్రప్రదేశ్‌ను జగన్ అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గా మార్చారు**

**- 14న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా చలో పిఠాపురం విజయవంతం చేద్దాం**

**-చలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన కడప జిల్లా జనసేన సమన్వయ కర్త సుంకర శ్రీనివాస్,రాజంపేట పార్లమెంట్ సమన్వయ కర్త అతికారి కృష్ణ**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్‌గా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మారారని కడప జిల్లా రాజంపేట పార్లమెంట జనసేన సమన్వయ కర్తలు సుంకర శ్రీనివాస్,అతికారి కృష్ణ లు అన్నారు. గురువారం నాడు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో జనసేన నాయకులు బుడ్డా నాగభూషణ అద్వర్యంలో నియోజకవర్గం జనసేన పార్టీ నేతలు సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కడప జిల్లా, రాజంపేట పార్లమెంట జనసేన సమన్వయ కర్తలు సుంకర శ్రీనివాస్,అతికారి కృష్ణ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన వీర మహిళా రెడ్డి రాణిలతోకలిసి ఈనెల 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా చలో పిఠాపురం విజయవంతం చేద్దాం అనే పోస్టర్లను వారు ఆవిష్క రించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు జనసేన అధినేత,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కేవలం ఎపి రాష్ట్రంలోనే కాకుండా దక్షణాది రాష్ట్రాలలో అయన పాలనను మేచ్చుకొంటున్నరన్నారు. జగన ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పులు పాలు చేయడం తో పాటు అవినితివంత మైన పరిపాలనతో రాష్ట్రాన్ని అదోగతిపాలు పట్టించారని మండిపడ్డారు. ఇటివలే పార్లమెంట్ సమావేశాలలో కుడా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ కుడా పవన్ కళ్యాణ ఒక వ్యక్తి కాదని తుఫాన్ అని అన్నారని వారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అయన గేమ్ చెంజర్ గా మారారని పేర్కొన్నారు.గత ఇదేళ్ళలో జగన్ పరిపాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసారని వాటన్నింటిని కుడా కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహకారంతో గాడిన పెట్టె విధంగా కృషి చేస్తుందన్నారు.ఈ నెల 14 న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి చలో పిఠాపురానికి రాయచోటి నియోజకవర్గం నుండి జనసేన నాయకులూ జనసైనికులు అభిమానులు భారీగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ శ్రీనివాస్,పటాన్ ,బిజెపి నాయకులు పాలగిరి శ్రీనివాస రాజు,నిర్మల్ కుమార్,జయరామ్ బుల్లెట్ విజయ్,ప్రదీప్,కొండా, నాగేంద్ర, సంజీవ,భరత్,రాజేశ్వర్, రెడ్డిప్రసాద్, నాయుడు,రాజశేఖర్, బుడ్డా శివాజి,బుడ్డా నాగరాజు,బుడ్డా హారి, గురుగింజకుంట శివప్రసాద్? నాయుడు(గుట్టబాబు) జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ డమ్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు విజ్ డమ్ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు స్థానిక కోడూరు పోలీస్ కార్యాలయంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కోడూరు ఎస్సై నవీన్ బాబు ఓపెన్ హౌస్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించి, నేటి సమాజంలో విద్యార్థులు ఎలా ఉండాలో, ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో వివరించి,మీకు ఏదైనా సమస్యవస్తే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 100కి కాల్‌చేయాలని మరియు పోలీస్ స్టేషన్‌లోని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ గురించి అలాగే పోలీస్ రక్షణ వ్యవస్థ గురించి మరియు రేడియో ఫ్రీక్వెన్సీ గురించి సవివరంగా వివరించి సమాజంలో విద్యార్థులు ఆడపిల్లలు ధైర్యంగా ముందుకు సాగాలని మీకు ఏదైనా సమస్య వస్తే పోలీస్ రక్షణ వ్యవస్థ ఎప్పుడు మీకు రక్షణగా ఉంటుందని ధైర్యం నూరి పోశారు. విద్యార్థునీ విద్యార్థులు సమాజంలో ధైర్యంగా జీవించాలని ఆశ భావం వ్యక్తం చేశారు.



# మేనేజ్మెంట్ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి విద్యార్థుల ప్రభంజనం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, జేఎన్టీయూ యూనివర్సిటీ విడుదల చేసిన మేనేజ్మెంట్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ యూనివర్సిటీ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించారని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మేనేజ్మెంట్ విభాగంలో బి. అమృత 85.5% తో మొదటి ర్యాంకు , ఎస్ షాహిన్ , ఎస్ . రుమానా , ఎస్. కౌసర్ , ఎస్. నందిని 83.37% తో రెండవ ర్యాంకు ఎస్. అతిఫా బేగం 83.25% తో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగామిగా నిలిచారని తెలియజేశారు .ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను మరియు ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ,ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. కళాశాల యందు అమలుపరుస్తున్న అకాడమిక్ , కమ్యూనికేషన్ స్కిల్స్, ప్లేస్మెంట్ ట్రైనింగ్, స్పోర్ట్స్ అండ్ గేమ్స్, వర్క్ షాప్స్ సెమినార్స్ వంటి అంశాలను ప్రామాణికంగా చేసుకొని యు.జి.సి సంస్థ నుండి నాక్ బి ప్లస్ గ్రేడ్ గుర్తింపు రావడం గర్వకారణం అని వివరిస్తూ యు జి సి అటానమస్ ప్రక్రియను వేగవంతం చేశామని తద్వారా ఆధునిక శాస్త్ర సాంకేతిక అంశాలు విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని అభిప్రాయ పడ్డారు.ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ , మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ మరియు అధ్యాపకులు అభినందించారు.

